అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# సామాజిక భద్రతా పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

ప్రజాసంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్ అన్నారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరాబ్యాంకు వారి సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (SST) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత జనసురక్ష ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ఎం. సుప్రభాత్ , ఏజీఎం లక్ష్మీ శ్రావ్యలతో కలిసి ఆయన మాట్లాడారు.బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు.ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్ అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కుటుంబానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తయారు చేసుకోవడం, పొదుపులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే దాచుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో క్రెడిట్ స్కోర్ పెంచుకోవాలని, రుణాలను బ్యాంకుల్లోనే తక్కువ వడ్డీకే పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్‌మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని,సైబర్‌మోసాలపై జాగ్రత్తలు



తీసుకోవాలన్నారు. అనంతరం జన సురక్ష భద్రత ఇన్సూరెన్స్ పథకాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జన సురక్షపథకాలను నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలతో పథకాలపై అవగాహన అంశాలపె చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం కె.కృష్ణశర్మ, ఎస్‌బీఐ ఏజీఎం సతీష్, టీజీబీఆర్ఎం ఆశాలత, ఎల్‌డీఎం శివరామకృష్ణ, ఎస్ఎస్టి సిఎఫ్ఎల్ పీడీ వి.ఆంజనేయులు, అడిషనల్ డీఆర్‌డీఓ జంగారెడ్డి, డీపీఎం ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాలనర్సయ్య, ఎంపీడీవో రాజా త్రివిక్రమ, ఏపీఎం రమణ, ఎస్ఎస్‌టీసీఎఫ్ఎల్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య స్వప్న, మండల సీబీఐ, టీజీబీ బ్యాంకు మేనేజర్లు అంజన్‌కుమార్, పి.శిల్ప, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, నాగరాజ్, కౌన్సిలర్లు ఉమ,భాను, నవీన్, బ్యాంక్ సిబ్బంది శ్రీధర్, నరేష్, బ్యాంక్ కరస్పాండెంట్లు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.